సాధువులారా మీరు రండి

Ayyappa · Telugu

స్వామి శరణం అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప
స్వామియే శరణం అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప
స్వామి శరణం అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప

సాధువులారా మీరు రండి భక్తులారా అందరు రండి
పరశురామ క్షేత్రమునకు పాదయాత్ర
పంబానది తీరమునకు పాదయాత్ర
స్వామి *శరణం అయ్యప్ప* ...

కార్తీక మాసమున మాల వేసి పూజ చేసి
రెండుముడులు మోసుకుని పాదయాత్ర
పంబానది తీరమునకు పాదయాత్ర ×2
స్వామి *శరణం అయ్యప్ప* ...

అక్కడ చూడు అయ్యప్ప స్వామి ఇక్కడ చూడు అయ్యప్ప స్వామి
అక్కడ చూసిన అయ్యప్ప స్వామి ఇక్కడ చూస్తే అయ్యప్ప స్వామి
అక్కడ ఇక్కడ ఎక్కడ చూసిన అయ్యప్పే స్వామి
మన హృదయంలో నివసించిన అయ్యప్ప స్వామి
స్వామి *శరణం అయ్యప్ప* ...